## మంత్రి జూపల్లి కృష్ణారావుకు సన్మానం

**◆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...**



మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణా రావు కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లిలో మండలంలో శనివారం పర్యటించారు. మంత్రి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు. మంత్రి ఆధ్వర్యంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోవు రోజుల్లో మంత్రి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ




దొంగల నుంచి రికవరి చేసిన సొమ్మును చూపిస్తున్న జిల్లా ఎస్పీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నిత్యం ఈ మధ్య కాలంలో ఇండ్లకు వేసిన తాళాలను పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అచ్చంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నందుకు వారిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణానికి చెందిన మోటమరి వినోద్‌కుమార్, మండ్ల శివ అనే ఇద్దరు దొంగలను పట్టుకొని వారి నుంచి 84.3 గ్రాముల బంగారం, 1470 గ్రాముల వెండితో పాటు రూ.1లక్ష నగదు రికవరి చేసినట్లు తెలిపారు. ఇరువురు దొంగలు అచ్చంపేట, కల్వకుర్తి తదితర ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకొని తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేశారని, వీరిపై 2పోలీస్‌స్టేషన్లలో 9 కేసులు నమోదయ్యాయన్నారు. గతంలో కూడా హైదరాబాద్‌లోని మీర్పేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో కూడా ఇరువురిపై 10కేసులు నమోదయ్యాయన్నారు. ఇలాంటి దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విహారయాత్రకు, శుభకార్యాలకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి సమాచారమివ్వడంతో పాటు స్థానిక పోలీస్‌స్టేషన్లలో సమాచారమివ్వడం ద్వారా కొంత మేరకు దొంగతనం అరికట్టవచ్చునని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్‌ను నిర్వహించారని, దొంగలను పట్టుకోవడంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ప్రజలకు, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులకు విజ్ఞప్తి ఏమనగా గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు, వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కావున అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుంది. కావున అందరికీ విజ్ఞప్తి చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాము.

## మూవీ డైరెక్టర్ జానకిరామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మృతుడి తల్లిని పరమర్శిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**గోపాల్‌పేట ఆగష్టు 10 ప్రభాత వార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలో హనుమాన్ల గడ్డకు చెందిన మూవీ డైరెక్టర్ కోమరి జానకిరామ్ (44) ఆర్థిక సమస్యలతో గురై ఈ నెల 5వ తేది సోమవారం రోజున హైదరాబాదులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషమం తెలుసుకున్న గోపాల్‌పేట్, రేవల్లి మండలాల ఇంచార్జ్ మందా సత్యశీలరెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు నేరుగా జానకిరామ్ స్వగృహానికి వచ్చి తల్లి అనంతమ్మను ఓదార్చి భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యుల మనో ధైర్యం కల్పించి తన వంతుగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతమ్మకు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జానకిరామ్ తమ్ముడు బాలకృష్ణ భావోద్వేగానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయిన నేటి వరకు ఆచూకీ తెలియలేదు అని కుటుంబ సభ్యులు చెప్పారు. జానకిరామ్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న, కేతేపల్లి వెంకటయ్య, కొంకలి మల్లేష్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, తెలుగు బాలయ్య, కొంకలి రవి, కొంకలి వెంకటేష్, బైండ్ల భాస్కర్, చిన్న, శ్రీశైలం కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి



మహిళతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**గోపాల్‌పేట ఆగష్టు 10 ప్రభాత వార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శనివారం సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు అందుబాటులో డాక్టర్‌లు ఉండాలని, డ్యూటీ డాక్టర్ క్లవెన్ మార్క్‌కు పలు సూచనలు చేశారు. సాదారణ కాన్పులు అధిక ప్రాధాన్యత ఇచ్చి సామాన్యులకు ఆర్థిక భారం తగ్గించాలని అన్నారు. బుద్ధారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ దంపతులకు అదే హెల్త్ సెంటర్‌లో జన్మించిన మగబిడ్డను ఆశీర్వదించి, ఆ దంపతులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, మాజీ సర్పంచ్ శ్రీను, పట్టణ అధ్యక్షులురాజేష్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది కవిత, స్వాతి ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన గోరటి రాందాస్, మేకల పోషమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఎఎంసీ మాజీ చైర్మన్ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ నిజామొద్దీన్, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర వెంకటయ్య, మేకల పాండు, రామాంజన్, బాలకిష్టయ్యగౌడ్, దున్న రవి, దున్న భాస్కర్, కుమార్, బాలయ్య, మల్లేష్, ఫక్రుద్దీన్ తదితరులు ఉన్నారు.



బాధితుడి ఇంటిదగ్గర చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## ప్రజల వద్దకి కాంగ్రెస్ పాలన

- **ఆఫీసుల చుట్టూ తిరగవలసిన పని లేదు**
- **కొత్త సంప్రదాయంతో ప్రజల వద్దకే పథకాలు**
- **ఇంటింటికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ**
- **పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు10 ప్రభాతవార్త :** గతంలో అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రజా ప్రతినిధుల ఇళ్ళ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన కనుకరించకపోగా నిర్లక్ష్యంగా మాట్లాడే వ్యవస్థ నుంచి నేడు పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలను అందజేస్తున్నారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు ఎమ్మెల్యేని స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ..గత ప్రభుత్వా పాలనలు ప్రభుత్వ పథకాలను అందుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందేనని నేడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు ఒక్కరు కూడా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని ఈ క్రమంలోనే మీకు మంజూరైనా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు, కళ్యాణ లక్ష్మి చెక్కులు గాని, ముఖ్యంమత్రి సహాయనిధి చెక్కులు గాని, దళారులను నమ్మి మోసపోకూడదని వీటి మంజూరి కోసం ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఎంతోమందిని ఎమ్మెల్యేలుగా చూసామని నేడు మాకు ఇంటి వద్దకే ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కులను తీసుకువచ్చి అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తమ లాంటి ఎమ్మెల్యేను ఎప్పటికీ కూడా మర్చిపోమని వారు ఆనందం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ ప్రదాత పి.శివశంకర్



నివాళులర్పిస్తున్న బిసి సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్, ఆగష్టు 10 ప్రభాతవార్త :** బిసిలకు రిజర్వేషన్లు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని, నేడు అనుభవిస్తున్న ఫలాలు అందించిన గొప్ప మహనీయుడు బిసి రిజర్వేషన్ల ప్రదాత పి.శివశంకర్ అని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌సాగర్ అన్నారు. శనివారం బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో పి.శివశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జిల్లాలోని కుల సంఘ ప్రతినిధులతో కలిపి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహెందర్ జాండ్ర సంఘం, ప్రేమ్‌సాగర్ సగర సంఘం, బుగ్గన్న కుమ్మరి సంఘం, సారంగి లక్ష్మీకాంత్ పద్మశాలి సంఘం, దుర్గేశ్ రజక సంఘం, గంజి ఆంజనేయులు ముదిరాజ్ సంఘం, ఆశన్న ముదిరాజ్ బిసి జర్నలిస్టు సంఘం, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, బిసి సమాజ్ ఉద్యోగ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బిసి సమాజ్ మహబూబ్‌నగర్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు, జాండ్ర సంఘం నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనసందోహంతో పులకించిన మన్యంకొండలు

**- శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో మన్యంకొండకు పోటెత్తిన భక్తులు**



మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



శ్రీదేవిభూదేవి సమేతంగా శ్రీవెంకటేశ్వర స్వామివారు

**దేవరకద్ర, ఆగస్టు10 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శనివారం భక్తజనసందోహంతో పులకించిపోయింది. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా మన్యంకొండకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. దీంతో మన్యంకొండలు భక్తులలో పులకించిపోయాయి. జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి తరలివచ్చారు. ఈ నెల 5 నుండి మన్యంకొండలో శ్రావణమహోత్సవ పూజలు ప్రారంభం అయ్యాయి. ప్రతి ఏడాది దేవస్తానంలో శావణ మహోత్సవ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణమాసం పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల సెప్టెంబరు 8వరకు స్వామివారి సన్నిధిలో ఈవిశేషోత్సవాలు జరుగనున్నాయి. దేవస్థానంలో శ్రావణ మాసం పూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**స్వామి వారికి విశేషపూజలు:** ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం శ్రీ లక్ష్మీసహస్రనామార్చనపూజ, మద్యాహ్నం విష్ణుసహస్రనామార్చన, హనుమద్దాసుల వారి భజన పారాయణం, శాంతి హోమం, సాయంత్రం శ్రీ వెంకటేశ్వరసహస్రనామార్చన, శ్రీ రామ సహస్రనామార్చన, భజన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ముందుగా దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు అచరించారు. అనంతరం స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకోన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. వ్రత మండపంలో వ్రతాలు నిర్వహించారు. దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.

**స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు...**

విశేషదినోత్సవం సందర్భంగా మన్యంకొండలోస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారిని రకరకాల పూలు, వివిధ బంగారు ఆహరణాలతో సార్వాంగ సుందరంగా అలంకించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోనేరులో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు





## యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**● డివైఎఫ్ఐ నాయకులు**

**చిన్నంబావి, ఆగష్టు 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో స్థానిక వనరులను బట్టి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బి.కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తి అవుతుందని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలతో పాటు స్థానికంగా ప్రజలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధుల పరిపాలన కాల పరిమితి ముగిశాక ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామాలు ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారమనేది జరగడం లేదని, ఇటీవల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు గ్రామలలో ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామాలలో నెలకొన్న సమస్యలు సర్వే బృందం దృష్టికి రావడం జరిగిందని, ఇటీవల కురుస్తున్న ముసురు వానల వలన ప్రతి గ్రామంలో గుంతలు ఏర్పడిన వాటిలో నీళ్లు నిలువ ఉండడం వల్ల దోమలు పెరిగి ప్రజలకు విషజ్వరాలు, మలేరియా తదితర వ్యాధులకు గురవుతున్నామన్నారు. చాలా గ్రామాలలో వీధిలైట్లు వెలగడం లేదని, సిసి రోడ్ల నిర్మాణం, మట్టిరోడ్ల నిర్మాణం చాలా వీధులకు లేకుండా ఉందని ఈ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు 12 తేదీ నాడు చిన్నంబావి మండల తహసిల్దార్ కార్యాలయంలో డివైఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నాను మండలంలోని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాసం బాబా, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## నాగ్ అశ్విన్‌ది మన ప్రాంతం కావడం గర్వకారణం

- **ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం...**
- **కలెక్టర్, డైరెక్టర్ నాగ్ అశ్విన్‌లతో కలిసి పాఠశాల అదనపు గదుల ప్రారంభంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



నాగ్ ఆశ్విన్, కలెక్టర్‌తో కలిసి పాఠశాల అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కల్కి సినిమా ద్వారా భారతదేశం పేరును ప్రపంచ వ్యాప్తంగా చాటిన ప్రముఖ దర్శకుడు నాగ్ ఆశ్విన్‌ది మన నాగర్ కర్నూల్ కావడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలంలోని తన స్వగ్రామం ఐతోల్ గ్రామంలో నాగ్ ఆశ్విన్ తన సొంత నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు గదులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డైరెక్టర్ నాగ్ ఆశ్విన్‌లతో కలిసి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అపార మేధాశక్తితో నాగ్ ఆశ్విన్ ప్రపంచ స్థాయిలో భారతదేశ చరిత్రను కల్కి సినిమా ద్వారా చాటారని ప్రశంసించారు. చిన్న పల్లెటూరు నుంచి ప్రపంచానికి తనశక్తిని నిరూపించిన నాగ్ ఆశ్విన్‌ను యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సొంత ఊరికి సేవ చేయాలని భావిస్తున్న నాగ్ ఆశ్విన్, ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఆర్థికంగా స్థోమత కలిగిన వ్యక్తులు సేవా భావాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి స్వగ్రామం తూడుకుర్తిలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి సొంతగా 10 ఎకరాల భూమిని అందజేశారని, పేదల కోసం కళ్యాణమండపం నిర్మించారని, తాడూర్ ప్రభుత్వ కళాశాలకు మూడు ఎకరాల స్థలాన్ని, మెడికల్ విద్యార్థులకు బస్సును ఇచ్చారని గుర్తు చేశారు. 20 ఏళ్ల పాటు వైద్యుడిగా ఉండి ప్రజా సేవకోసం నాన్న గారి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని, మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యానన్నారు. ఐతోల్ గ్రామాన్ని ఖచ్చితంగా మండలంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పాఠశాల పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తానన్నారు. అనంతరం నాగ్ ఆశ్విన్‌ను, అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



పాఠశాల విద్యార్థులతో డైరెక్టర్ నాగ్ ఆశ్విన్, కలెక్టర్, ఎమ్మెల్యే

## ఆపదలో ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్న వారుపేదలకు సహాయం అందిస్తే ఎళ్లవేళలా గుర్తుంచుకుంటారన్నారు. కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజకీయాలకతీతంగా పంపిణీ చేస్తున్నామని గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజల మధ్య ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుస్తాయని వాటని పరిష్కరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. తన ఎన్నికల్లో కార్యకర్తలు కృషి చేశారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తాను కృషి చేస్తానని, నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**తెల్కపల్లి, ఆగష్టు 10 ప్రభాతవార్త:** పేద ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి సుమిత్ర, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, ఎంపిటిసిలు విజయలక్ష్మి, ఉమాదేవి, మాజీ ఎంపిపి బండ పర్వతాలు, మాజీ సర్పంచ్‌లు నరెందర్‌గౌడ్, బాలగౌడ్, మండల పార్టీ నాయకులు, యువజన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు..



కొడుకు చేతిలో మృతి చెందిన సుల్తాన్ (52)

**తెల్కపల్లి, ఆగష్టు 10 ప్రభాత వార్త:** మద్య మత్తులో పడి జులాయిగా తిరుగుతూ కన్న తండ్రిని అతి కిరాతకంగా హత్య చేసిన కసాయి కొడుకు సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టునెల్లి కుదురు గ్రామానికి చెందిన బింగి మల్లేష్ (24) చెడు వ్యసనాలకు, మద్యానికి బానిస అయ్యి ఎటువంటి బాధ్యత లేకుండా పని చేయకుండా గ్రామంలో జులాయిగా తిరుగుతుండడంతో శుక్రవారం రాత్రి తండ్రి బింగి సుల్తాన్ కొడకు మల్లేష్‌ను మద్యం మానాలని బాధ్యతగా పని చేసుకోవాలని మందలించగా మద్యం మత్తులో ఉన్న మల్లేష్ ఇంట్లో మంచంపై నిద్రి స్తున్న తండ్రి బింగి సుల్తాన్ (52)పై అతి కిరాతకంగా గొడ్డలితో ఛాతిపై, గొంతుపై నరికి చంపినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య బింగి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.నరేష్ తెలిపారు. ఈ హత్యతో గ్రామంలో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేశారు. కన్న తండ్రిని హత్య చేసిన కసాయి కొడుకు బింగి మల్లేష్‌ను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే



నెట్టెంపాడు కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల, ఆగష్టు 10, ప్రభాతవార్త:** గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి శనివారం నియోజకవర్గంలోని కెటిదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న సాగు నీటి కాలువలను పరిశీలించారు. గత సంవత్సరంలో కాల్వలకు సంబంధించి మరమ్మత్తు పనులను త్వరిత గతిన చేయించి ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకు నీరు అందే విధంగా కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ర్యాలంపాడు రిజర్వాయర్ ను పూర్తి స్థాయి నీటిమట్టం నాలుగు టీఎంసీలు కానీ, లీకేజీ కారణాలవల్ల కేవలం 1:30టీఎంసీల నిలవ ఉంచడం జరిగిందన్నారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లినామని, త్వరలోనే నిపుణుల కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందువలన ఈ సంవత్సరం చివరి ఆయకట్టు వరకు నీరు అందించడం జరిగిందన్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను త్వరలోనే పనులు పూర్తి చేసి పూర్తి సామర్థ్యం నీటిని పెంచే విధంగా రెండు పంటలకునీరు అదే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ వైస్ ఎంపీపీరామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుకుంద హనుమంతు , తిమ్మారెడ్డి, రంగారెడ్డి, గోపాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి

**హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్**



తన నివాసంపై జాతీయ జెండాను ఏర్పాటు చేసిన శాంతికుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు10 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారతీయ జనతా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మహబూబ్‌నగర్ లోని ఆయన నివాసంపై పాలమూరు మోదీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ జాతీయ పతాకాన్ని ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర దినోత్సవానికి ముందు ప్రతి ఒక్కరు వారి ఇళ్ళపై జాతీయ జెండాను ఉంచాలని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని శాంతి కుమార్ గుప్త చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కందుర్ రమేష్, గొడుగు ఆంజనేయులు, కొడంగల్ అసెంబ్లీ కో కన్వీనర్ రాము, మహేష్, నారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

## గుజరాత్ బచావ్ యాత్రలో భూత్పూర్‌కు చెందిన అబుబాకర్

**భూత్పూర్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ చేపట్టిన గుజరాత్ బచావ్ యాత్రలో భూత్పూర్‌కు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శి అబు బాకర్ సిద్ధిఖీ పాల్గొన్నారు. గుజరాత్ ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ సేవాదల్ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 9నుంచి 26వరకు 18 రోజుల పాటు గుజరాత్ బచావ్ పేరిట రాష్ట్రంలో పాదయాత్రను చేపట్టింది. కాంగ్రెస్ సేవాదల్ నాయకులు, కార్యకర్తలు రోజుకు 20నుంచి25 కిలోమీటర్ల చొప్పున దాదాపు 300 కిలోమీటర్లు పాదయాత్రను నిర్వహించి ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం తరఫున భూత్పూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ సీనియర్ నాయకుడు అబు బాకర్ సిద్ధిఖీ సీఎం కార్యాలయం నుంచి సెలక్షన్ పత్రాన్ని అందుకున్నారు.

## హకీం పేట స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన బట్లదిన్నె విద్యార్థిని ఎం సాత్విక



**ఇటిక్యాల ఆగష్టు 10 ప్రభాతవార్త :** మండల పరిధి లోని బట్లదిన్నె గ్రామం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం సాత్విక రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలో పాల్గొని హైదరాబాద్‌లోని హాకీం పెట్ స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగన్న విద్యార్థిని తండ్రి సుంకన్న తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లా నుండి ఎం.సాత్విక విద్యార్థిని మాత్రమే ఎంపిక కావడంతో విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగన్న, వాలంటీర్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు విద్యార్థినిని అభినందించారు. అంతేకాక స్పోర్ట్స్ పాఠశాలలో సీటు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేస్తున్న కోన రాజశేఖర్

**దేవరకద్ర, ఆగస్టు10 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం అనారోగ్యం కారణంగా మృతిచెందిన వాకిటి కృష్ణయ్య కుటుంబానికి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కోన రాజశేఖర్ ఆర్థికసహాయం అందజేశారు. మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకొన్న కోన రాజశేఖర్ మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి ఆదేశానుసారం రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి ఆదేశానుసారం పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఆర్థికసహాయం అందజేసారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మక్తల్ టౌన్, ఆగష్టు 10 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మక్తల్ పట్టణంలో కార్యక్రమ ఉద్దేశాన్ని మండల అధ్యక్షులకు ముఖ్య నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమర యోధుల విగ్రహాల పరిశుభ్రతలో భాగంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలలతో ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్, జిల్లాఉపాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి నాగప్ప, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, జయనందరెడ్డి పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# వాసవీమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర, ఆగస్టు 10 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైనశ్రీవాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి8వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగా వైభవంగా ప్రారంభయ్యాయి. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నిర్వహకులుఅన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు. 11న ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.



మంటపరాధన పూజ నిర్వహిస్తున్న భక్తులు



దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహిస్తున్న భక్తులు

**ఘనంగా సుప్రభాత సేవ:** ఈ సందర్భంగా సాంప్రదాయరీతిలో ఉత్సవాలలోని మొదటిరోజు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో బ్రహ్మముహూర్తంలో అమ్మవారి బ్రహ్మశ్రీ అలయ ప్రధాన అర్చకులు హరి శంకరశర్మ తరిమల, బ్రహ్మశ్రీ శివకుమార్‌శర్మ పురోహిత అధ్వర్యంలో సుప్రభాత సేవపూజా కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే గణపతి పూజ, ప్రదోశకాలంలో ధ్వజారోహణం, పుణ్యాహవచనం, నవగ్రహ మంటపారాధన, ప్రధాన దేవతఅవహావనం, మహామంగళ హారతి, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు. దేవస్థానాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘ అధ్య క్షురాలు గుద్దేటి మంజుల రాణి, చంద్రయ్యశెట్టిలతో పాటు మహిళలు, స్థానిక అర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు ఉపదేవతా మూర్తులకు అభిషేకం:** ఉత్సవాల చివరిరోజు ఆదివారం అలయంలో ఉండే ఉపదేవతా మూర్తులకు అభిషేకం, నిత్యార్చన, అష్టోత్తర కలశారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, పంచామృతాభిషేకం, పంచాభిషేకంతో మహామంగళ హారతి తదితర పూజలను నిర్వహిస్తారు. అలాగే విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారినిరకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాల తో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. కావున అమ్మవారి ఈ భ్రహ్మోత్స వాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, చంద్రయ్యశెట్టిలు కోరారు.

# రాజా బంగ్లాకు పూర్వవైభవం తీసుకొస్తాం

- అవగాహన లేని రోడ్ల నిర్మాణంతోనే రాజాప్రసాదంలోకి వర్షపు నీరు
- ఎన్ని ఇబ్బందులు ఉన్న రాజాప్రసాదన్ని కాపాడుకుంటాం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



రాజా ప్రసాదాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు10, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకే తల మాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా బండ్ల) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయి , వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్ కి ముప్పు వాటిల్లేల ఉందని గొప్ప చరిత్ర కలిగిన రాజ మహల్‌కి ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటాం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం అయన , రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు . రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు . గత ప్రభుత్వ పాలకూలాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు. త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వవైభవం వచ్చేలా తీర్చిదిద్దు తామని ఆయన అన్నారు. పట్టణ వాసులు జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకారించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , మున్సిపాల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

- కార్యకర్తలకు అండగా ఉంటా.. పార్టీ కోసం ప్రతిఒక్క కార్యకర్త కష్టపడాలి
- బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**కెటిదొడ్డి, ఆగష్టు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాగుంట గ్రామంలో గట్టుమీద వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా పాగుంట శ్రీశ్రీ లక్ష్మి ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా పాగుంట శ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ నియోజకర్గంలో ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నిర్మొహమాటంగా తనవద్దకు వచ్చి చెప్పాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాటాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే విఫలం అయిందని అన్నారు. ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం బాసు హనుమంతు నాయుడును వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు, ప్రజలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్, ఎస్.రాము, శేఖర్‌నాయుడు, తిరుమల, గోవిందు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులిజాల శివశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- మున్నూరు కాపు ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దుంకుడు శ్రీనివాస్



మాట్లాడుతున్న దుంకుడు శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 10 ప్రభాతవార్త:** మున్నూరుకాపు ముద్దుబిడ్డ శివశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మున్నూరు కాపు ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ శివశంకర్ బిసి సమాజానికి రిజర్వేషన్లు కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అదేవిధంగా తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగి తెలంగాణకు తెలంగాణలోని బిసిలకు రావలసిన హక్కులపై పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా వారు చేసిన సేవలపై గుర్తుగా వారి శిలా విగ్రహాన్ని మహబూబ్‌నగర్‌లోని పద్మావతి కాలనీలో ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మున్నూరు కాపు ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలని తీర్మానించారు. ఇటీవల రిటైర్ అయిన ఉద్యోగులకు, నూతనంగా నియామకమైన ఉద్యోగులకు త్వరలోనే సన్మాన కార్యక్రమం చేపట్టాలని జిల్లా కార్యవర్గం తీర్మాణించడం జరిగింది. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుక్కస్వామి, ప్రధాన కార్యదర్శి కోరమును శ్రీనివాసులు, ట్రెజరర్ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురుషోత్తం, పాకాల వెంకటయ్య, నర్సి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోనెల కృష్ణయ్య, రమేష్, శివానంద, చంద్రకాంత్, వెంకటయ్య, బండారు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బ్యాంకులలో రైతులు తీసుకున్న రుణాలు మఫీ చేయించండి



ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న పలు గ్రామాల రైతులు

**ఇటిక్యాల ఆగష్టు 10 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం లోని మనవపాడు మండలం కొరవిపాడు, మెన్నిపాడు , బొంకూరు, మానవపాడు, ఇదే మండలంలోని పలు గ్రామాల రైతులు అలాగే అలంపూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన రైతులు పక్కనే ఉన్న కర్నూలు పట్టణంలో ఐ.సి ఐ.సి బ్యాంకు పంచలింగాల శాఖ యాక్సిస్ బ్యాంకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులలో రైతుల వ్యవసాయ రుణాలు తీసుకోవడం జరిగిందని మాకు అలంపూర్ నియోజకవర్గం లోనే ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఓటర్ కార్డు అన్ని ఆధారాలు ఇక్కడే ఉన్నాయని గత ప్రభుత్వంలో కూడా ఈ బ్యాంకులలో రుణమాఫీ జరిగిందని రైతులు వినతిపత్రంలో వవరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఈ రైతులకు రుణమాఫీ చేసేలా చూడాలని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడిని పై గ్రామాల రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి రైతుల రుణామాఫీ కోసం కృషి చేస్తామని వారు రైతులకు హామీ ఇచ్చారు.

## 18.5 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర, ఆగస్టు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయి ల్‌సాగర్‌లో నీటిమట్టం శనివారం 18.5 ఫీట్లకు చేరింది. జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగుతుంది. ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కుడికాలువనీటిసరఫరా నిలిపివేశారు. ఎడమకాలువ కొనసాగుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

## రోగులకు వైద్య పరీక్షలు

**నారాయణపేట టౌన్, ఆగష్టు 10 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని 23వ వార్డులో పిహెచ్ఎస్ ఉన్న పాఠశాల దగ్గర శనివారం రాయల్ మదర్ థెరిస్సా సొసైటీ ఆధ్వర్యంలో మహ్మద్ యూసుఫ్‌తాజ్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా సునంద మల్టి స్పెషాలిటీ డైరెక్టర్ డా. ప్రసాద్‌శెట్టి 200ల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి స్థానిక పెద్దలుమహ్మద్ నవాజ్ మూస, మహ్మద్ ఖురేషి, కాలనీ యువకులు, సునందమల్టీ స్పెషాలిటి ఆసుపత్రి సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

## పోరాటాల వల్లే విజయాలు

**వనపర్తి రూరల్ ఆగష్టు 10 ప్రభాతవార్త:** ఉద్యమ నేతల పోరాటాల వల్లనే ఉపాధ్యాయుల హక్కులు నెరవేరుతున్నాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య అన్నారు. యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాల సందర్భంగా టీఎస్ యుటఎఫ్ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ టి.హనుమంతు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంఘము లేని నాటి నుంచి కోర్టు ద్వారా సాధించి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించారని, తద్వారా అనేక హక్కులు నెరవెర్చుకున్నామని అన్నారు. అధ్యాయనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించే యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు. విద్యా రంగాన్ని రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ , తిమ్మప్ప, ఆర్ రామన్ గౌడు, లక్ష్మణ్‌గౌడ్, నాయకులు శివ, డిరాము, ఆంజనేయులు, వెంకటేష్, అయోధ్య రాములు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడిఆవు మృతి

**ఉప్పునుంతల, ఆగష్టు10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అయ్యవారిపల్లి తండాలో రామావత్ సర్ రాంకు చెందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. వ్యవసాయ పొలంలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. మృతి చెందిన ఆవు విలువ దాదాపు రూ. 60 వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఊర్మిళ యాదిరెడ్డి అధికారులను కోరారు.

## మక్తల్ నారాయణపేట రోడ్డు మరమ్మతు చేపట్టాలి



రోడ్డును బాగుచేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగష్టు 10 ప్రభాతవార్త :** పూర్తిగా ధ్వంసమై అధ్వాన్న స్థితిలో ఉన్న మక్తల్, నారాయణపేట రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు భవిష్యత్తులో నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మక్తల్ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డు గోతుల మయంగా మారి వాహనదారులకు పగలే చుక్కలు చూపించే విధంగా తయారైందన్నారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ రోడ్డుపై రద్దీ పెరిగినందున తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.ఆంజనేయులు, గోవిందరాజ్, ఆంజనేయులు, లక్ష్మన్న, గజలప్ప, చంద్రాములు, సూర్యప్రకాష్, ఎస్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, ఆగష్టు 10 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుంతబాయి ఎల్లప్ప నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి విజయ్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుకుంద, హనుమంతు, కొండయ్య, డి.నారాయణ, రంగారెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే..** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనుగోనిపల్లి మాజీ సర్పంచ్ సూరి కుమారుని రిసెప్షన్ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుకుందు హనమంతు కొండయ్య డి.నారాయణ, రంగారెడ్డి, గోపాల్ గంట రమేష్ , శ్రీరాములు , గద్వాల కిష్టప్ప హారికృష్ణ బుడ్డ రాములు హెచ్ నర్సింలు హెచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ కార్యక్రమం



**అయిజ ఆగష్టు10, ప్రభాతవార్త:** మండలంలోని పలు వ్యవసాయ పొలాలలో ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలానికి చెందిన కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సూన్ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి జాతీయ జెండాల వితరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం విచ్చేసి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదిరా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా హర్గర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపున్విడం జరిగింది నీ పిలుపులో భాగంగా మండలంలోని వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి వ్యవసాయ కూలీలకు రైతులకు జాతీయ జెండాలు ఇచ్చి మీ ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని సూచించారు. ఆగష్టు 15వరకు జాతీయ జెండా ఎగరవేసి కార్యక్రమం ఉందని వారందరికీ వితరణ చేసి మీ ఇండ్లపై జాతీయ జెండాలు ఎగురవేసుకోవాలని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 10సంవత్సరాల పాలనలో భారతదేశం శరవేగంగా ముందుకెళ్తుంది అని అన్నారు 2047 వరకు వరకు మనకు స్వాతంత్రం విచ్చేసి 100 సంవ్సరాలు పూర్తయితుందని అప్పటికల్లా దేశం విశ్వగురు స్థానానికి చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ పనిచేస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి కంపాటి భగత్ రెడ్డి పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కుచట్టం బోర్డును ఏర్పాటు చేయాలి

**నారాయణపేట టౌన్, ఆగష్టు 10 ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 5 (2), 5(3)ను అనుసరించి సమాచారహక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచారహక్కు చట్టం కమిషనర్లను నియమించాలన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి జిల్లా ఉపాధ్యక్షులు పంతికి చిన్నయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన సమాచార హక్కుచట్టం బోర్డులు లేవు. కొన్ని కార్యాలయాల్లో పాత అధికారుల పేర్లతో ఉన్న బోర్డులు ఉంటే తొలగించి, ప్రస్తుత కొత్త అధికారుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేసి, అందులో పౌర సమాచార అధికారుల పేర్లు, సహాయ పౌర సమాచార అధికారుల పేర్లు, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి మొబైల్ నంబర్లతో సహా రాయాలి. రాష్ట్రంలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన ఆర్టిఐ 2005 బోర్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడి సమాచారం ఎవరిని అడగాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారని, అందుకు అన్ని ప్రభుత్వ శాఖలలో సెక్షన్ 5(2), 5(3) ప్రకారం సమాచార హక్కుచట్టం బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంఛార్జి ఎడ్ల కురుమయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యాతరి గోపాల్, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, అసెంబ్లీ నాయకులు గణేష్, మండల నాయకులు సందకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

**జడ్చర్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆదేశాల మేరకు జాతీయ నాయకుల విగ్రహాలు, స్మారక చిహ్నాల వద్ద పరి శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. జడ్చర్లలోని నేతాజీ చౌరస్తా సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద శుభ్రపరిచి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గత కొన్ని సంవత్స రాలుగా హర్ ఘర్ తిరంగా అభి యాన్ కార్యక్రమం ఎంతో ఉత్సా హంగా కొనసాగుతుందన్నారు. ఇటీవల జరిగిన మన్‌కీ బాత్ ప్రోగ్రాంలో జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో పట్టణా ధ్యక్షుడు సామల నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయబాలకృష్ణ, అసెంబ్లీ కోకన్వీనర్ సామల నర్సిం హులు, సీనియర్ నాయకులు సీతారాం, టౌన్ కార్యదర్శి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మురళి, అమర్‌నాథ్‌గౌడ్, నాగరాజు, పిట్టల నరేశ్, జగదీశ్‌సింగ్, మల్లేష్, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, రఘు, విశ్వనాథ పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

- టీఎల్‌ఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రైవేట్ కళాశాలలో చదు వుతున్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, టీఎల్‌ఎఫ్ నారా యణపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అధ్యాపకుల హెల్త్ కార్డులు, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రతి పాదనలు పంపుతామని పేర్కొన్నారు. గురు కులాల్లో మిగిలిపోయిన పోస్టులను 1ః2కు ఎంపికైన అభ్యర్థులతో తదుపరి ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తనను తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకీ జిల్లా నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటా..



శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడుతున్న జిల్లెల ఆదిత్యరెడ్డి

**పెబ్బేర్ ఆగస్టు 10 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గత ఐదు రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు వారి నివాసానికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. రాంపురం గ్రామానికి చెందిన బోయ రవి అనారోగ్య రీత్యా బాధపడుతున్న సంగతి తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి నివాసానికి వెళ్లి వారికి మనో ధైర్యం కల్పించడం జరిగింది. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, రాంపురం సహదేవుడు, జనంపల్లి మహే శ్వర్‌రెడ్డి తోమలపల్లి కృపాకర్ రెడ్డి, బున్యదిపురం నరేందర్, రాంపురం ఈశ్వర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, సోషల్ మీడియా పాతపల్లి చంద్రశేఖర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు పి.అనిల్, నరేష్, పురుషోత్తం, సురేష్ నాయుడు రాంపూర్ వైస్ ప్రెసిడెంట్, తాజామాజీ సర్పంచ్ ఆశన్న, రంజిత్, సత్య నారాయణ రాజ్ నాయక్, కృష్ణయ్య, గట్టన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఆగస్టు10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రం లో యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనం గా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాలాజీ ఉద్యమ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభి వృద్ధి, ఉపా ధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా అభ్యుదయ, శాస్త్రీయ దృక్పథంలో, ఉద్యమ స్ఫూర్తితోపని చేస్తూ నిరంతరం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యుటిఎఫ్‌కు 50సంవత్సరాలు పూర్తయి 51వ వసం తంలోకి అడుగిడుతున్న సమయాన స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఉద్యమాభి వందనాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.భీమయ్య, వెంకట నాయక్, శశిరేఖతో పాటు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**అడ్డాకుల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్య స్థితి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ జితెందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మహ్మద్, రామలింగేశ్వరస్వామి, దేవస్థానం మాజీ ఛైర్మన్ రమేష్‌గౌడ్, మండల మాజీ కో ఆప్షన్‌ఖాజాగోరి, గ్రామ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, తిరుపతయ్య యాదవ్ చల్మారెడ్డి, నక్కరమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో నేడు సైబర్ నెట్ కేఫ్‌ను ప్రారంభించనున్న మున్సిపల్ ఛైర్మన్

**భూత్పూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలో కొత్తగా సైబర్ నెట్ కేఫ్‌ను ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రారంభించను న్నారు. నెట్ కేఫ్‌ను బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండి ఖదీర్ నిర్వ హించనున్నారు. బీఆర్ఎస్‌కుచెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా మొక్కలు నాటాలి

◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



మొక్కలను నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన నవ మహోత్సవం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మీరు మీ ఇంట్లో చేసుకునే ప్రతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ ఐదు చెట్లు నాటాలని అన్నారు. ప్రతి పల్లెల్లో స్వచ్ఛదనం పచ్చదనం ఆవి ష్కృతం అయినప్పుడే సమాజం సురక్షంగా ఉంటుందని జీవకోటి మనుగడకు మొక్కలు ఆధారమన్నారు. మొక్కలు లేకపోతే ఏ జీవి బ్రతక డానికి అవకాశం లేదన్నారు అటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్య క్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా మొక్కలు నాటాలన్నారు. చెట్లతోనే స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన ఆరో గ్యం, స్వచ్ఛమైన నీరు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు కాలుష్య నివారణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ,మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ సుమిత్ర యాదగిరి, జయసుధ మధు గౌడ్, నక్క రాములు, భువనేశ్వరి శ్యామ్, చంద్రకళ ,ఎల్ఐసి కృష్ణ ,చీర్ల సత్యం సాగర్, జయమ్మ శరవంద, భూవనేశ్వరి శ్యామ్, భాష నాయక్, జంపన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియాకో ఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, నైట్ హెవీ వెహికల్స్ మెకానికల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పఠాన్ అయ్యప్పన్ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ,మైనార్టీ నాయకులు ఎండి రహీం ,టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ లతీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, ఇమ్రాన్, రాజసింహారెడ్డి, చుక్క రాజు యాదవ్ సలీం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య, ఈరపోగు శ్రీనివాసులు, విశ్వం బాబు, మహేష్ చిరంజీవి, పి వెంకటేష్, తాడిపర్తి ఉదయ్, గొర్ల భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల ఆగస్టు 10, ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా లబ్ధిదా రులకు స్వయంగా పంపిణీ చేశారు. అల్లంపూర్ మండలం కాశాపురం గ్రామానికి చెందిన మహేష్‌కు మంజూరైన 12 వేల రూపాయల ఎమ్మెల్సీ చల్లా వెంకట రామిరెడ్డి అలం పూర్ ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. అలాగే ఎర్ర వల్లి గ్రామానికి చెందిన చంద్రయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60 వేల రూపాయలు చెక్కు వీరాపురంలో రాములమ్మకు 10 వేల 500 రూపాయల చెక్కును చెన్నుపాడు గ్రామానికి చెందిన నరేష్కు 14 వేల రూపాయల చెక్కును అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అందేకాన ఆర్ గార్లపాడు గ్రామంలో రాము వారం రోజులు మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి కుటుంబ సభ్యులుకు మనోధైర్యం ఇచ్చారు. కొండేరు గ్రామంలో సాయికుమార్ వివాహా నికి ఎమ్మెల్యే విజయ్యుడు హాజరై నూతన వధూవర లను ఆశీర్వదించారు .అంతేకాక పలు వివా కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .శనివారం నియోజకవర్గంలో అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు చెక్కుల పంపిణీ వివాహ పలు వివాహాలలో పాల్గొని బిజీ బిజీగా పర్యటనలు సాగించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి బాలకృష్ణారెడ్డి ,సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి, నారాయణ నాయుడు, రామ్ రెడ్డి, రవి ప్రకాష్ జ్ఞానేశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 14 వరకు కేంద్రంపై నిరసన కార్యక్రమాలు

### సెంట్రల్ ట్రేడ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు10 ప్రభాతవార్త:** సెంట్రల్ ట్రేడ్ యూని యన్స్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యా లయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణను దూకుడుగా కొనసాగిస్తూ, వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రజలకు అనుకూలమైన చట్టాలను మారుస్తూ, కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను నోటిపై చేయడము, భారత న్యాయ సంహిత 23 (బిఎన్ఎస్)ను అమలు చేయడం, నేషనల్ మానిటై జేషన్ పైప్‌లైన్ ద్వారా పెద్ద కార్పోరేట్లకు ఆర్థిక వెసలుబాటు కల్పించే చర్యలు వేగవంతం చేసిందని, పరిపాలనకు వచ్చిన 20 రోజుల్లోనే మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8 మంది మైనార్టీ మతస్తులపై మూక దాడులకు పాల్పడిందని ఆర్ఎస్ఎస్ దాని హిందూమత శక్తులు అనేక విద్వేష కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప ప్రజాస్వామ్యాన్ని మంటగల్పు తుందని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి వినాశకర చర్యలన్నింటిని కార్మిక వర్గంరైతు వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఎదుర్కోవాలని ఈ నేపథ్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో 9 నుండి 14 వరకు వివిధ రూపాల్లో ఆందో ళన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో జడ్చర్ల, దేవరకద్ర, బాలానగర్, భూత్పూర్‌లలో జన జాగరణ 14వ తేదీ అర్ధరాత్రి వరకు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జరిగే జన జాగరణలు జయ ప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, సిఐటియు రాష్ట్ర నాయకులుకిల్లెగోపాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలెన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి చంద్రకాంత్, టౌన్ సిఐటియు కన్వీనర్ రాజ్‌కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్, భానుప్రసాద్ యాదవ్ కరపత్రాలను విడుదల చేశారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి నిధులు కేటాయించాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు



పెద్దాపూర్ గ్రామ నడిబొడ్డున ఉన్న పశువుల మురుగునీరు బావి

**ఉప్పునుంతల, ఆగస్టు10 ప్రభాతవార్త:** గ్రామాలలో పరిశుభ్రత నెల కొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిధుల కొరతతో మొక్కుబడిగా సాగిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు ఆరోపించారు. ఈనెల 5 నుండి 9 వరకు చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమా నికి నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ర్యాలీలు అవగాహన సదస్సులతోనే సరిపె ట్టారని ఆయన అన్నారు. అక్కడక్కడ గ్రామ పంచాయతీ సిబ్బందితో పిచ్చి మొక్కలను తొలగించారని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్ర మంలో భాగంగా బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు మందుల పిచి కారీలను చేయలేదని ఆయన ఆరోపించారు. పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమానికి ఐదురోజులు సరిపోవని 10 నుంచి 15 రోజుల వరకు కేటాయించాలని ఆయన కోరారు. మలేరియా, చికెన్‌గున్యా, డెంగీ వంటి జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను కోరారు. రాజకీయాలకు తావు లేకుండా యువజన సంఘాలు ప్రజల భాగస్వామ్యంతోఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరి శుభ్రత కార్యక్రమం మంచిదే అయినప్పటికి స్థానిక రాజకీయ జోక్యంతో ప్రభుత్వ లక్ష్య నీరుగారి పోతుందని ఆయన అన్నారు.

## ప్రజా సమస్యలపైన సిపిఐ పార్టీ నిరంతర పోరాటాలు




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్ నర్సింహ

**గద్వాల ఆగస్టు 10 ప్రభాతవార్త:** మోడి పాలనలో దేశం ధనవంతుల చేతుల్లోకెల్లి ప్రజలు, పేదలు, నిర్వీర్యం అవుతున్నారని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల్ నరసింహ అన్నారు. కమ్యునిస్టు పార్టీ సిపిఐ ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల్ నరసింహ పిలుపు ఇచ్చా రు. శనివారం నాడు సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని గద్వాల పట్టణంలోని వాల్మీకి భవన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ యెక్క సమావేశానికి బాల్ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ పాలనలో ఇండియా ధనవంతుల చేతులోకి వెళ్లి ప్రజలు మరింత పెదలుగా మారు తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మతమంటూ అభివృద్ధి ప్రజల అవసరాలను జీవితాలను గాలికోదిలేసినారన్నారు. ప్రజ లకు జీవన ప్రమాణాలు పెంచకుండా ఉపాధి అవకాశాలు కల్పించకుండా కొద్ది మంది పెట్టుబడి దారుల ప్రయోజనాలకోసం చట్టాలు చేయడం అంటే దేశానికి భవిష్యత్ లేకుండా చేయడమేనన్నారు. ప్రభుత్వ రంగా లను బాగు చేయకుండా మొత్తం ప్రైవేటీ కరణ చేయడమంటే అత్యధిక జనాభా పేద వర్గాలున్న ఈ దేశం ఎట్లా నిలబడలుగుతుందని ప్రశ్నిం చారు. అందుకే ప్రజలు సామాన్యుల కోసం నిరంతరంగా త్యాగాలు పోరాటాలు చేసే కమ్యునిస్టు పార్టీలు బలపడినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. నేడు కమ్యునిస్టులు బలంగా దురదృష్టవశాత్తూ పెట్టు బడిదారులు మతోన్మాదులు కమ్యూనిస్టుల మీద విషం కక్కుతూ దుష్ప్రచారం చేస్తూ వాళ్ళ దోపిడీ కాలాన్ని నడుపుతున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వంలో సిపిఐ పార్టీ అభివృద్ధి విషయంలో సహకారం ఇస్తూనే ప్రజల బాగోగుల కోసం పోరాటాలు ఎత్తుకొని ఆయా పాలకులకు గుర్తు చేస్తామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల నెట్టమపాడు, గట్టు, తుమ్మిల్ల ఎత్తిపోతుల ప్రాజెక్టులను పూర్తి చేసి ర్యాలం పాడు రిజర్వా యర్లను పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. చిన్నోని పల్లి రిజర్వాయర్ ఉపయోగం లేనందున రద్దుచేయాలని డిమాండ్ చేశారు. త్వరలో ప్రాజెక్టుల సంద ర్శన సిపిఐ ఎంఎల్ఏ సాంబశివ రావు తో కలసి చేస్తామన్నారు. జిల్లాలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం పెంచాలని అందుకోసం నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి డి.ఆంజనేయులు జిల్లా నిర్మాణం పైన మాట్లాడారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్దబాబు, రవి, కృష్ణ, ఆశన్న, నాగార్జున, గోపాల్, రావు సిద్ధప్ప చిన్నయ్య కాసిం బుచ్చన్న ప్రవీణ తదితలతో పాటుమీద ప్రజాసంఘాల నాయకులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు, గ్రామ కార్యదర్శులు

## ఎంపి డికె అరుణమ్మకు చోటు దక్కడం పట్ల హర్షం



ఎంపి డిఎ అరుణమ్మకు కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

**మాగనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షు రాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మకు చోటు దక్కడం పట్ల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మొదటి పార్లమెంట్ సమావేశా ల్లోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని సమస్యలపై గళంవిప్పి, నారాయణపేట జిల్లాకి సైనిక్ స్కూల్ కావాలని మాట్లాడిన డికె అరు ణమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మన ప్రధాన మంత్రి నరెంద్రమోడీ వికిసిత్ భారత్ సంకల్పం సాకా రమయ్యే దిశగాఅడుగులు వేస్తున్నదనిఈసందర్భంగా తెలిపారన్నారు. డికె అరుణ మ్మకుఉన్న అనుభవం ఎన్డీఎప్రభుత్వం సక్సస్‌ఫుల్‌గా బిల్లు ప్రవేశపెట్ట డానికి ఉపయోగపడుతుందని అశోక్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా మంత్రి జూపల్లి జన్మదినోత్సవం



వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో జూపల్లి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**పెబ్బేర్ ఆగస్టు10 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు పుట్టినరోజు వేడు కలు పెబ్బేరు మండల కేంద్రంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన అనంతరం నేతలు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఎందరో ముఖ్యమంత్రులతో పనిచే సిన అపార అనుభవం గల జూపల్లి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రము లోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాను నిర్వహిస్తున్న శాఖలకు వన్నె తెచ్చేవిధంగా సంస్కారణలు తీసుకువస్తున్నారని బడు గులకు బాసటగా నిలిచే కృష్ణరావు అయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం వనపర్తి నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాను, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, కె రాములు, శివ, వికలాంగుల సంఘం నేతలుఆటో మధు, పెద్ది రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ పంచాయతీకి చెందిన జక్కుల సరిత గత కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని శనివారం మృతురాలి కుటుంబసభ్యులను ఉప్పలవెంకటేష్ సభ్యులు పరామర్శించి అందిం చారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దారమోని గణేష్, జక్కుల బాల రాజు, రాజేష్, సాయిలు, రామస్వామి తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు వడ్త్యవత్ లక్ష్మణ్‌నాయక్



నియామక పత్రం అందుకుంటున్న వడ్త్యవత్ లక్ష్మణ్‌నాయక్

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచమ్మ గడ్డతాండకు చెందిన వడ్త్యవత్ లక్ష్మణ్‌నాయక్ తిరిగి 2వ సారి సేవా లాల్ సేన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరా బాద్‌లో రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబునాయక్, ఎమ్మెల్సీ రాములునాయక్‌ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకు న్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాన న్నారు. 2వ సారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి, బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీఆంజనేయస్వామికి జలాభిషేకం



పవిత్ర జలాలను బ్యాండ్ మేళాలతో తీసుకువెళ్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త:** శ్రావణమాసం తొలి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో శ్రీఆంజనేయ స్వామి విగ్రహానికి జలాభిషే కాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి లో వెలసిన శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుంచి బ్యాండ్ మేళాలతో భజన కీర్తనలతో గ్రామ శివారులో ఉన్న శ్రీఆంజనే యస్వామి బావి వద్ద పవిత్ర జలాలకు పూజలు నిర్వహించిన అనంతరం కొత్తమట్టి కుండలో పవిత్ర జలాలను తలపై ఉంచుకుని భజన కీర్తనలు, గోవింద నామస్మరణలతో పురవీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది. అక్కడి నుంచి నేరుగా శ్రీఆంజనేస్వామి దేవాలయానికి పవిత్ర జలాలను చేర్చారు. అక్కడ వేద పండితులు స్వామివారి విగ్రహానికి పవిత్ర జలాల తో అభిషేకాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తుల కు ప్రసాద వితరణ చేశారు. రాత్రికి అఖండ భజనలు నిర్వహించారు. కార్యక్రమంలోగ్రామంలోని హిందూభక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఉప్పునుంతల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అది కార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లో కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో అన్ని గ్రామాల్లో బిజెపి పోటీ చేస్తుందని అన్నారు. గత పార్ల మెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకుకార్యాచరణ రూపొందించాలని ఆయనపేర్కొన్నారు. సమావే శంలో జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్‌గౌడ్, వేముల నరెందర్‌రావు, దుర్గాప్రసాద్, కుందేల సైదులు, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కృషి వల్లనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు 98శాతం పూర్తి

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త**

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ కృషి వల్లనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు 98శాతం వరకు పూర్తయ్యాయని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. శనివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ రైతాంగానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇక్కడ ప్రాజెక్టుకు 2007వ సంవత్సరంలో భూమిపూజ చేశారని గుర్తు చేశారు. అప్పుడు ప్రాజెక్టుకు కేవలం ఒక్క టిఎంసి నీరు నిల్వ ఉండే విధంగా ఏర్పాట్లు చేయగా అనంతరం ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి ఈ ప్రాంత రైతాంగం సమస్యలను అప్పటి శాసనసభ్యులు సతీష్‌కుమార్ తీసుకెళ్లి వివరించి దాని సామద్యాన్ని 1టిఎంసి నుండి 8 టిఎంసిలకు పెంచి వందల కోట్లు నిధులు తీసుకువచ్చి ప్రాజెక్టు పనులు 98శాతం పూర్తి చేసి ట్రయల్‌రన్ సైతం పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వార పూర్తయితే నియోజకవర్గంలోని 1లక్ష 6వేల ఎకరాలు సస్యశ్యామలం కానుందని ప్రాజెక్టు పూర్తికి చేసేందుకు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ చేసిన కృషిని నియోజకవర్గ ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. అయితే ఈ మద్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు 437కోట్లు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి నిధులు త్వరగా విడుదల చేయించి పనులు వెంటనే పూర్తి చేయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## స్వతంత్ర సమరయోదులను స్మరించుకోవాలి

**బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్**

**హుస్నాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త** దేశం కోసం పోరాడిన స్వతంత్ర్య సమరయోదులను స్మరించుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌గార్ల ఆదేశాలు, రాష్ట్ర కమిటీ సూచనల మేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర్యం కోసం పోరాడిన మహాను బావులను స్మరించుకుంటూ పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని శుద్దిత చేయడంతో పాటు సర్ధార్ వల్లబాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణ ప్రజలందరూ ఈనెల 15 స్వతంత్ర్య దినోత్సవం వరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు, నాయకులు స్వరూపచందు, మహేష్కర్, రాంప్రసాద్, ప్రశాంత్, సాయి , అనంతస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజ్ సంఘం భవన సముదాయాల నిర్మాణానికి 5ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో అన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నాయని కావున తమకు సైతం స్థలం కేటాయించి ప్రభుత్వం తరుపున భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధి కోస ం కృషి చేస్తుందని గత మాసంలోనే ముదిరాజ్ భవన రీడింగ్ రూం నిర్మాణా నికి 50 లక్షలు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవిందర్, నాయకులు పెండ్యాల ఐలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోస్టాఫీసు సేవలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కొమురవెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోసా న్‌పల్లి గ్రామ పోస్టాఫీసులో శనివారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సబ్ పోస్ట్ మాస్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ వెస్ట్ సబ్ డివిజన్ మెయిల్ బిక్షపతి తపాలశాఖ ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. తపాలశాఖలో పలు రకాల సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రకరింగ్ డిపాజిట్, సేవింగ్స్ బ్యాంక్, టైం డిపాజిట్, గ్రామీణ తపాల జీవితబీమా, పోస్టల్ లైఫ్ బీమా అలాగే 10 యేండ్లలోపు ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకులో 555 రూపాయాలు 10 లక్షల ప్రమాద బీమా, రూ.749 రూ.15 లక్షల ప్రమాద బీమా పై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు సంతోష్‌కుమార్, నర్సయ్య, శ్రీనివాస్, నర్సింహులు, అఖిల్, రమేష్, ప్రశాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణంతో వ్యక్తి ఆత్మహత్య

**బెజ్జంకి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** అనారోగ్య కారణంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని కల్లెపల్లిలో శనివారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన నాంపల్లి(45) గత కొద్ది రోజులుగా మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాదపడత న్నట్లు తెలిపారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కృష్ణారెడ్డి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

**నంగునూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఈనెల 25న ఉదయం 11 గంటలకు సిద్దిపేటలో కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ముదిరాజ్‌లు పెద్దయెత్తున్న హాజరై జయప్రదం చేయాలని కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి జిల్లా ఇంచార్జి కొంతం శ్రవణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పడిగే ప్రశాంత్ ముదిరాజ్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని నంగునూర్‌లో ముదిరాజ్ సంఘంలో కొరివి కృష్ణ స్వామి విగ్రహ ఆవిష్కరణ కరపత్రాన్ని ముదిరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బహుజన నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముదిరాజ్ జాతిపిత హైదారాబాద్ తొలి మేయర్ కుల సంఘాల అధ్యక్షుడు కొరవి కృష్ణస్వామి అని కొనియడారు. నంగునూర్ నుంచి ముదిరాజ్‌లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యమధర్మ ముదిరాజ్, మిద్దె రవి, రావుల రాజు, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్, కొంతం శ్రావణ్ ముదిరాజ్, బైరి సాయి ముదిరాజ్, బోనాల శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## మిరుదొడ్డి అంబేద్కర్ సంఘం(మాల) నూతన కార్యవర్గం ఎన్నిక

**మిరుదొడ్డి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మిరుదొడ్డి అంబేద్కర్ సంఘం(మాల) నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మద్దెల రాజేశం, ఉపాధ్యక్షులుగా దార స్వామి, ర్యాకం బాబు, ప్రధాన కార్యద ర్శిగా అస్క స్వామి, సంయుక్త కార్యదర్శిగా పోడేటి బిక్షపతి, మద్దెల రాజయ్య, కోశాధికారిగా మద్దెల స్వామి, సాంస్కృతిక కార్యదర్శిగా నర్మ అంజి, సలహాదారులుగా నర్మల చంద్రం, ర్యాకం నరసింహులు, ర్యాకం నరసింహులు, నక్క రాజయ్య, మద్దెల అంజయ్య, పోడేటి మల్లయ్య, మద్దెల మల్లయ్య, మద్దెల చంద్రం, మద్దెల మంకయ్య, దార మల్లయ్యను ఎన్నుకున్నారు.



జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న మల్లేష్‌గౌడ్

## గౌడుల అభ్యున్నతికి కృషి : మల్లేష్‌గౌడ్

**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గౌడుల అభ్యున్నతి కోసం తాను కృషి చేస్తానని గౌడ కులహక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన గంగాపురం మల్లేష్‌గౌడ్ అన్నారు. గౌడ కుల హక్కు ల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రేనట్ల మల్లేష్‌గౌడ్ చేతుల మీదుగా శనివారం సమితి మండల అధ్యక్ష నియామక పత్రాన్ని మల్లేష్‌గౌడ్ అందు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గౌడులు అన్ని రంగా ల్లో రాణించాలని, అందుకు అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ కార్మికుల సమస్యల పరిష్కారానికి హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కల్లుగీత కార్మికు లకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా సంక్షేమ పథకాలు తీసుకురా వాలని కోరారు. తమపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించినం దుకు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్య క్రమంలో గౌడ సంఘం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## చందన్‌వెళ్లి ఉచిత వైద్య శిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** షాబాద్ మండలం చందన్‌వెళ్లి గ్రా మంలో వెల్స్పన్ ఫౌండేషన్, భాస్కర్ ఆసుపత్రి, శ్రీబాలాజీ దంత వైద్య శాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సుమారు 76మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని మందులు, ఇంజెక్షన్లు తీసుకున్నారు. ఈసందర్బంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ....భాస్కర్ ఆసుపత్రి గత 8సంవత్సరాలుగా రోగుల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. కావున గ్రామస్థులు ఉపయోగించుకోవాలన్నారు. వెల్స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ మాట్లాడుతూ....పెద్దలందరికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, మం దులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామస్థులకు స్త్రీలకు సంబం ధించిన వైద్య నిపుణులు, కంటి, దంత, కీళ్ల, సాధారణ, మానసిక, చిన్న పిల్లలకు సంబంధించిన వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వెల్స్పన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, రమేష్, భాస్కర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్**



**కడ్తాల్, ఆగష్టు 10 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండల పరిధిలో ఉన్న అనుమసుపల్లి గ్రామం లో ప్రతినెల రెండవ శనివారం శ్రీ పరమేశ్వర వీరాంజనేయ స్వామి ఆల యంలో క్యాతిక లక్ష్మమ్మ, పర్వతాలు వారి కొడుకు, కోడలు అమూల్య రవికుమార్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిరమిడ్ ట్రస్టు ఛైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు మం గళపల్లి నరసింహరాజుగౌడ్, నరసింహగౌడ్, కృష్ణయ్య, రామకృష్ణ, నరేష్, గోపియా జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మా స్కూల్‌కు నో రూల్స్..!

**నిబంధనలకు విరుద్ధంగా రెండవ శనివారం**

**పాఠశాల కొనసాగింపు... ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘాలు**

**అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**తాండూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** అన్ని పాఠశాలల తీర ఒకటైతే.. మా పాఠశాల తీరు మరీ సపరేట్.. మా పాఠశాలకు నో రూల్స్ అంటూ వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ స్కూల్ యాజమాన్యం బరి తెగింపు చర్యలకు పాల్పడుతుంది. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలువు రోజు రెండవ శనివారం పాఠశాల కొనసాగించడంపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం జిల్లా నాయకులు దీపక్‌రెడ్డితో పాటు మరి కొందరు నాయకులు పాఠశాలకు చేరుకొని యాజమాన్యాన్ని నిలదీశారు. ప్రభుత్వ సెలువు రోజు పాఠశాలను ఎలా కొనసాగిస్తారంటూ వాగ్వివాదానికి దిగారు. తమ పై అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలపడం కొసమెరుపు. అయితే, ఈ విషయంపై పాఠశాల యాజమాన్యం సంఘటనను బయ టకు పొక్కనీయకుండా ముడుపులు చెల్లించనట్లు తెలిసింది. ఆగమేగాలపై పాఠశాల వద్దకు చేరుకున్న విద్యార్థి సంఘం నాయకులు యాజమాన్యం చేత ముడుపులు తీసుకొని మిన్నకుండి పోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడ విద్యార్థి సంఘం నాయకులు పలు సంఘటనల్లో మీడియాను వాడుకుంటు పబ్బంగడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



మందులు పంపిణీ చేస్తున్న చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి

## అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలి

**చల్లా నర్సింహ్మారెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమని తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మహేశ్వరం మండలము చిన్నతుప్రా గ్రామంలో జరిగింది. ఈ కార్యక్ర మానికి చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డితో పాటు జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డితో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండాలనే ఉద్ధేశ్యంతో గ్రామ యువకులు ఆర్ట్ ఫౌండేషన్ వారి సహకారంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద సేవా కార్యక్ర మాలు చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతుం దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాద య్య, రాజు, రాఘవేందర్, ఫౌండేషన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎఇ సురేందర్

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త** దేవరయాంజాల్ విద్యుత్ సబ్‌స్టేష న్‌లో 11కెవి డిఎంసి ఫీడర్‌కు సంబంధించి మరమ్మతు పనుల కారణంగ ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుం దని వినియోగదారులు సహకరించాలని శామీర్‌పేట విద్యుత్ ఎఇ సురేందర్ పేర్కొన్నారు. శామీర్‌పేట సెక్షన్ పరిధిలోని దేవరయాంజాల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11కెవి డిఎంసి ఫీడర్ పైన ఉన్న చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు దేవరయాంజాల్ సబ్‌స్టేషన్ నుంచి అర్కలగూడ వరకు గల గోదాములకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. అదే విధంగ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అరికలగూడెం నుంచి డిఎంసి వై జంక్షన్ వరకు గల గోదాములకు, వ్యవసాయ కనెక్షన్స్‌కు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎఇ సురేందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరిం చాలని ఆయన కోరారు.

## శ్రీవిష్ణు, శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



శ్రీవిష్ణు, శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త ఉద్దెమర్రిలోని** శ్రీవిష్ణు, శివాలయం (అక్కన్న, మాదన్నలు నిర్మించిన పూర్వఆలయం)లో శనివారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం జరిగింది. శనివారం మూడుచింతలపల్లి మం డలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు, శివాలయంలో శ్రీవేంకటేశ్వర స్వామికి, శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి శనివారం, సోమవారం ప్రత్యేక పూజలు జరపటంతో పాటు నిత్య పూజలు కూడ నిర్వహి స్తున్నా రు. అదే విధంగ గత కొన్నాళ్ల నుంచి ప్రతి శనివారం దాతల సహ కారం తో ఈ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఉద్దెమర్రి గ్రామానికి చెందిన బర్ల రమేష్, నాగ మణి దంపతులు నిర్వహించారు. దీనికి ముందుగా శ్రీస్వాముల వారికి పూజలు చేసి ఆ తరువాత అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి, సభ్యులు రవీందర్‌గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగల్ల రమేశ్‌లు వారికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటింటా మొక్కలు నాటాలి

**మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు**



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, పాల్గొన్న కౌన్సిలర్ సురేశ్, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు ఇంటింటా మొక్కలు నాటాలని, ఖాళీ స్థలాల్లోనూ మొక్కలను నాటాలని, పర్యావరణ పరిరక్షణ కు దోహదపడాలని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు కోరారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 9వ వార్డు హకీంపేట్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం సందర్భంగ చైర్మన్ రాజేశ్వర్‌రావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రజలు భాగస్వాములు అయి మొక్కలు నాటాలన్నారు. అదే విధంగ వర్షాకాలం కావటంతో సీజనల్ వ్యాధులు ప్రభల కుండ పరిశుభ్రత పాటించాన్నారు. ఇళ్లతో పాటు ఇళ్ల పరిసరాలు, కాలనీలు అన్ని పరిశుభ్రత పాటించాలని, పారిశుద్యం అమలు చేయాలన్నారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ప్రతి వార్డులో ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయటం జరిగిందని, మొక్కలను నాటాలని పచ్ఛదనాన్ని పెంచాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సూచించారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ఐదు రోజుల పాటు జరిగిందని వైస్‌చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు వివిధ వార్డులలో మున్సిపాల్టీ పరిధిలో పాల్గొనటం జరిగిందన్నారు. దీనిలో వారితో పాటు మున్సిపల్‌లోని వివిధ వార్డులలో స్పెషల్ ఆఫీసర్ వీణ, కమిషనర్ వెంకటగోపాల్, మేనేజర్ శ్రవన్‌కుమార్, డిఇ సునీత, అధికారులు, సిబ్బంది, బిల్‌కలెక్టర్లు, మెప్మా సిబ్బంది, అంగ న్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొనటం జరిగిందని అన్నారు. హకీంపేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేశ్‌తో పాటు వార్డు ఆఫీసర్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ హయాంలోనే టేక్మాల్ సోసైటీ అభివృద్ధి

**సింగిల్‌విండో చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి**

**టేక్మాల్, ఆగస్టు 10 , ప్రభాతవార్త:**

టేక్మాల్ సోసైటీలో కోట్లది రూపాయాల అవినీతి జరిగిందంటూ ఫిర్యాదులు చేస్తూ, సోషల్ మీడియాలలో వస్తున్న ఆరోపణలు సత్యదూరంగా ఉన్నాయని ఇందుకు ఏ విచారణకైనా తాను సిద్దంగా ఉన్నానని టేక్మాల్ సోసైటీ చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి అన్నారు. శనివారం టేక్మాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘంలో ఏలాంటి అవినీతికి తావులేదన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హయంలోనే తాను చైర్మెన్‌గా ఎన్నికయ్యానన్నారు. సుమారు కోటి రూపాయల నిధులతో సోసైటీలో జరిగిన అభివృద్ధి అంతా మంత్రి దామోదర్ హయంలోనే అని అయన స్పష్టం చేశారు. మంత్రి, ప్రజల ఆశ్వీరాధంతోనే రాజకీయాల్లోకి వచ్చనని ఆయన గుర్తు చేశారు. తాను ఎక్కడ ఏ తప్పు చేయలేదని సహకారం సంఘాన్ని మరింత అభివృద్ధి పర్చాలన్న ఉద్దేశ్యంతోనే బిఆర్ఎస్ అధికార పార్టీలో చేరడం జరిగిందన్నారు. సహకార సంఘం గోదాంస్థలం ఆ స్థలం గతంలో సోసైటీకి ధనంగా ఇచ్చారని కొను గొలుమాల్ చేశారంటూ అక్కడ రైతులకు 3 లక్షలిచ్చి 25 లక్షలు నొక్కేశారన్న ఆరోపణలు వంద శాతం ఆ వాస్తమన్నారు. సోసైటీని అభివృద్ధి పర్చాలన్న ఉద్దేశ్యంతో వారి కుంటుంబ వారసులతో, గ్రామ నాయకులతో మాట్లాడి మార్కెట్ వాల్యువేషన్ ప్రకారం సేల్‌డిడి పేరిట రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణంలో 30లక్షల అవినీతి జరిగిందని అరోపిస్తున్నారు. కేవలం 25 లక్షలు మాత్రమే కర్చు అయ్యాయని 30లక్షల అవినీతి ఏలా చేశారో వాళ్లే చెప్పాలన్నారు. గిట్టని వాళ్లు కొందరు పని గట్టుకొని ఆవిశ్వాసాన్ని పెట్టి అది విగిపోవడంతో మరీ అవినీతి జరిగిదంటూ వారి పబ్బం గడుపుకునేందుకు గాను లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తిరిగి రెండో సారి సోసైటీ చైర్మెన్‌గా నియమించటం జరిగిందన్నారు. సోసైటీలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు భద్రంగా ఉన్నాయన్నారు. అవగాహన రహితంగా కొందరు నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తు ప్రజలను అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని సభ్యులు మండి పడ్డారు. తాను చేసిన అభివృద్ధితో సోసైటీ జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఆ అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని కొందరు కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని ఒప్పుకొక పోగా కోట్ల రూపాయల అవినీతి జరిగిదంటూ చెప్పుకోవడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. అవినీతి నిరుపణ విచారణకు సైతం తాను సిద్దంగా ఉన్నానని చైర్మెన్ యశ్వత్‌రెడ్డి మరో మారు చెప్పారు. అవినీతీ నిరుపిస్తే మండల సోసైటీ సభ్యుల ముందు తప్పుఒప్పుకొని వాళ్ల ముందే రాజీనామా చేస్తానన్నారు. తాను స్వార్ధ రాజకీయాలు చేయనని తాను పుట్టుకతో అన్ని విధాలుగా ఉన్న ఆర్థిక కుంటుంబం లోంచి వచ్చానన్నారు. కాని అరోపణలు చేస్తు కొందరు నాయకులకు వందల కోట్లు ఏలా వచ్చాయో చెప్పాలన్నారు. కోట్ల అవినీతీ జరిగిదంని ఆరోపణలు చేస్తున్నారు. ఆమాయకుల భూములను లాక్కొని మీలాగ కొట్ల రూపాయలు సంపాదించాలేనన్నారు. అవినీతి నిరుపిస్తే దేనికైనా సిద్దం లేకుంటే ఆరోపణ చేసిన నాయకులు ముక్కు నెలకు రాస్తారా అంటు హట్ కామెంట్ చేశారు. మీ ఆరోపణలు నిరుపించకుంటారా లేదో..! మీ విజ్ఞతకే వదిలేస్తున్నన్నారు. ఇందులో డెరెక్టర్లు మల్లయ్య, శ్రీశైలం, కిషన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరప్ప, మండల నాయకులు భాస్కర్, సిద్దయ్య, సలీం, సుధాకర్, రవి, సత్యం, సాలొవుద్దిన్, గొవింధచారి, మండల నాయకులున్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ పూజలు

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** శ్రావణ మాసం తొలి శనివారాన్ని పురష్కరించుకుని పట్టణంలోని భూమయ్య కాలనీలో కొలువున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మార్టి గ్రామానికి చెందిన బొమ్మల నర్సింలు, విజయలక్ష్మి దంతపుల ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి, శివ పంచాయాతన దేవాలయాల్లో ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి సభ్యులు కిషన్‌రావు, వెంకట్‌రావు, లక్ష్మణరావు, దీపక్, భద్రయ్యస్వామి, అంజయ్య, నర్వ బాలరాజ్, ఆర్‌కిషన్, కిష్టయ్య, రాజు, రామకృష్ణారెడ్డి, వెంకటేశం, మచ్చేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అలిగె పెంటయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళి

సిర్గాపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త: మండలంలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అలిగే బాలయ్య తండ్రికి అలిగే పెంటయ్య కానరాని లోకాలకు చేరిపోయినట్ల తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గోసాయిపల్లికి చేరుకుని పెంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుబూతి ప్రకటించారు. కార్యక్రమంలో తాజీ మాజీ సర్పంచ్ సాయిగౌడ్, పార్టీ అధ్యక్షులు బలరాం, సొసైటీ డైరెక్టర్ మారుతి పాటిల్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు బాలరాజ్, కుమ్మరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆర్థిక అభ్యున్నతికి పోస్టల్ పథకాలు

**-సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి త్రిపాఠి**



చిద్రుప్పలో తపాల సేవలపై అవగాహన కల్పిస్తున్న సబ్ డివిజన్ అధికారి త్రిపాఠి

**కంది, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కుటుంబాల ఆర్థిక అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ లాభాదాయకమైన పలు పథకాలను అమలు చేస్తోందని పోస్టల్ సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి దిబ్యాసంఘ త్రిపాఠి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిద్రుప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన తపాల సేవల సమృకృత సమ్మేళనం(డిసిడిపి) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపాఠి మాట్లాడుతూ పుట్టిన పాప నుంచి 65 సంవత్సరాల వయసు గల వారికి తపాలా శాఖలో మంచి లాభదా యకమైన పథకాలు అమలులు ఉన్నాయన్నారు. పొదుపు భీమా భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. స్వంత గ్రామంలోని పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏటిఎం ద్వార నగదును విత్‌డ్రా చేసుకునే అవకాశం పోస్టల్‌లో ఉందన్నారు. సేవింగ్, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, సీనియర్ సిటిజన్స్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్స్, కిసాన్ వికాస పత్రం, పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ లాంటి పథకాలు అమలులు ఉన్నా యని, ప్రజలు పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిద్రుప్ప మాజీ సర్పంచ్ నరసింహాగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రఘు, అంగన్‌వాడి టీచర్ కృష్ణవేణి, యూత్ నాయకుడు శ్రీశైలం, మెయిల్ ఓవర్ సీర్స్‌డి శ్రీనివాస్, ఎ శంకర్, బ్రాంచి పోస్ట్ మాస్టర్‌లు, తపాలా ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు10 ప్రభాతవార్త:**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) 50వ అవతరణ దినోత్సవం పూర్తయిన సందర్భంగా శనివారం మెదక్ పట్టణంలోని టీఎస్‌యూటీఎఫన కారాలయ ఆవరణలో సంఘ ఉద్యమ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పద్మారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న టీఎస్ యూటీఎఫన మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పద్మారావు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో సర్ణోత్సవాలు జరుపుకుంటుంది. యూటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని శిఖరాగ్రాన నిలిపి ఐక్య ఉద్యమాలు నిర్మించి, ప్రముఖ విద్యావేత్తలు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, లక్ష్మణ్‌రావు, బాలసుబ్రమణ్యం లాంటి 9 మందిని ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా గెలిపించుకొని, ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేల్ సాధించడం, అప్రెంటిస్ విధానం రద్దు, రెండు సంవత్సరాల కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం, 20088లో 13 సమ్మె జయప్రదం చేయడం, 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతుల సాధించడం, 2005 నుండి సీపీఎస్ విధారం రద్దు చేయాలని డిమాండ్‌తో మూడు సార్లు ఛలో పార్లమెంట్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించి సెప్టెంబర్ 1ని పెన్షన్ విగ్రహ దినంగా పాటిస్తూ నిరంతరం పోరాటం చేస్తూ వచ్చింది. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు భీమ్లా నాయక్, శేఖర్, భూషణం, పోచయ్య, కృష్ణ, కేవీఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**

**నందిగామ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** క్రీడలు శారీరక దారుఢ్యం పెరుగుదంతో పాటు ఆనం దాన్ని మానసిక ఉల్లాసానిస్తాయని ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్పష్టం చేశా రు. శనివారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో బంటారం మల్లేష్‌గౌడ్ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ మినీ స్టేడియంల ప్రారంభోత్సవం కార్య క్రమానికి వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడలుయువతలో స్నేహ సంబంధాలు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.



ఈకార్య క్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం శివశంకర్‌గౌడ్ మాజీ ఎంపిపిటిలు కొమ్ము కృష్ణ చంద్రపాల్‌రెడ్డి దేపల్లె కుమా రస్వామి గౌడ్ చేగురు సింగిల్ విండో చైర్మన్ అశోక్ మాజీ చైర్మన్ విఠల్ మాజీ సర్పంచ్ జెట్టకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



జంగ నరసింహులు కాంగ్రెస్ సీనియన్ నాయ కులు పసుల బుచ్చయ్య చేగురు పబ్బే శ్రీశైలం రవితేజ ఆవుల శివ భాస్కర్ గౌడ్ ఎంపి గిరి గౌడ్ బుగ్గ సాలయ్య మంకాల శ్రీశైలం ఎలికట్ట గుండాల వేణుగోపాల్ పాల్గొన్నారు.